నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15 జూన్ 2025 12 పేజీలు



## ధర్మపురిని అభివృద్ధిలో
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ఎస్సీ, ఎస్టీ మైనా ర్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- పెండింగ్ పనులన్నీ సత్వరమే పూర్తి చేయండి
- తాగు, సాగు నీటికి ఇబ్బందులు రావద్దు
- పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి..
- నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది
- ప్రజా సమస్యల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వండి..
- సంక్షేమ హాస్టళ్లకు అందించే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- అధికారులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశం

(వివరాలు 2లో)




# ప్రజలకు, కార్మికులకు మరింతగా సేవ చేసే అదృష్టం వచ్చింది

-సింగరేణి కార్మికులకు అండగా ఉంటా

-కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**సూర్య గోదావరిఖని**



తెలంగాణ ప్రజలతో పాటు, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ప్రజలకు, సింగరేణి కార్మికులకు మరింతగా సేవ చేసే అదృష్టాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు మొదటిసారిగా మంత్రి హెూదాలో చెన్నూరు నియోజకవర్గానికి వెళ్తున్న వివేక్ వెంకటస్వామి గోదావరిఖని పట్టణంలోని తన తండ్రి దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యూనియన్ మినిస్టర్‌గా తన తండ్రి వెంకటస్వామి సింగరేణి సంస్థలో లక్ష మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఒక దశలో సింగరేణి సంస్థ నష్టాల ఊబిలోకి వెళ్ళినప్పుడు కాపాడింది కాకా వెంకటస్వామి యేనని గుర్తు చేశారు. అందుకే సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు కాకా కుటుంబాన్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటారని, ఆయన వారసులుగా తాము కూడా కార్మికుల సంక్షేమం, సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన తనయుడు వంశీకృష్ణ ఎంపీగా గెలిచిన నాటి నుంచి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు, సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికుల కోసం ఢిల్లీలో కొట్లాడడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలను ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. రామగుండం ఎరువుల కర్మాగారం మూతపడిన సమయంలో తాను రూ.పదివేల కోట్ల రుణమాఫీ చేయించిన విషయాన్ని వివేక్ గుర్తు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ (మిగతా 2లో)

# యువకుడిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి

- ప్రధాన రహదారిపై ధర్నా..
- నిందితులెవరో చెప్పాలని కుటుంబ సభ్యులు బంధువుల డిమాండ్..
- డీఎస్పీ హామీతో ఆందోళన విరమణ..

**సూర్య గంభీరావుపేట**

(వివరాలు 2లో)



# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో 5,6,9,10 వార్డుల్లో పలు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్,పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం హయంలో పడవు పడ్డా పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో పలు సామాజిక భవనల కు నిధులు ఇవ్వడం జరిగిందని, నాంపల్లిలో మహిళా సంగ భవనానికి,కమ్యూనిటీ భవన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తున్నానని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతున్నామనీ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం పది సంత్సరాలలో మంజూరు చేయని నూతన రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగిందిన్నారు.పేద ధనిక తేడా లేకుండా రేషన్ కార్డు ఉన్నా వారికి సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని, వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు కోసం 47 కొట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. శుక్రవారం (మిగతా 2లో)

# నీట్ - 2025 ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

(వివరాలు 8లో)



# ధర్మపురిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**సూర్య ధర్మపురి:**
ధర్మపురిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొ న్నారు. శనివారం ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గ స్థాయి అభి వృద్ధి పనులపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఉన్నతాధికారులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి అభివృద్ధి ప్రణాళికపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధర్మపురి నియోజక వర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను అధి. కారులు సత్వరమే పూర్తి చేయించాలని మంత్రి ఆదేశిఀచారు. అలాగే పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించా లని, అటు రైతులకు ఇటు ప్రజలకు తాగు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీరు, తాగు నీరు, విద్యా, వైద్యం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, సివిల్ సప్లైస్, వ్యవసాయం, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యుత్ తో పాటు వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు, పూర్తయిన తర్వాత అభివృద్ధి పనులు, రాబోయే రోజుల్లో చేపట్టే కార్యాచరణ ప్రణాళిక, అభివృద్ధి, వివిధ పనులు పెండింగ్లో ఉండడానికి గల కారణాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు కీలక సూచనలు చేశారు అధికారులకు. ధర్మపురి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పెండింగ్ పనులు అన్నీ సత్వరమే పూర్తి చేయాలని, ఎక్కడా ఇబ్బందు లున్న తన దృష్టికి తీసుకురావాలని, పనులు పూర్తి చేయించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. ధర్మపురి నియోజక వర్గంలో పెండింగ్ సాగునీటి ప్రాజెకుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతతో సాగునీటిపారుదల అధికారులు పూర్తి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గంలో 95% వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తారని, అటు సాగునీరు ఇటు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమీక్షలో అధికారులు తెలిపిన సమస్యలు తొందరగా పరిష్కారం మార్గాలు అన్వేషించి పరిష్కరించుకోవాలని సూచించారు. మళ్లీ వచ్చే సమావేశం వరకు వాటి పెండింగ్లో పెట్టవద్దని మంత్రి పేర్కొన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అటవీ శాఖ అనుమతులు వచ్చేలా అధికారులు కృషి చేయాలని, ఇందుకు తాను ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి అధికారులతో మాట్లాడతానని తెలిపారు. అదేవిధంగా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఏ ఒక్క సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు బియ్యం పంపిణీ చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని , ఎప్పటికప్పుడు బియ్యం నాణ్యతను పరిశీలించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, టాయిలెట్స్, మరుగుదొడ్లు లేని చోట త్వరగా నిర్మించాలని ఆదేశించారు. వానకాలం వ్యవసాయ సీజన్లో రైతులకు విత్తనాలు, ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ పరంగా కూడా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రజలకు సైతం నాణ్యమైనవి అందించాలని అధికారులకు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకురావాలని సలహా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..**
ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను స్పీడుగా కంప్లీట్ చేయాలని సూచించారు. అధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి విషయంలో యాక్టివ్ గా ముందుకు సాగాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు సమస్యలను అధిగమించుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డిఓ మధుసూదన్, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రోజున 40 మందికి నష్ట పరిహారం అందించడం జరిగిందని, త్వరలోనే రోడ్డు వెడల్పు,ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీర్వాదాలు అందజేయాలని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు రని వారు ఎలాంటి ఆందోళనలు చెద్దవద్దన్నారు. మరో విడుతలో తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. త్వరలోనే రెండవ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, వేములవాడ పట్టణంలో ప్రతి వార్డు లో సీసీ రోడ్డు, డ్రైనేజీ ల నిర్మాణం చేపడతామనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ అన్వేష్ , మాజీ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు, కార్మికులకు మరింతగా సేవ చేసే అదృష్టం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

సెగ్మెంట్ పరిధిలోని ప్రజల ఆశీర్వాదం తమ కుటుంబానికి ఉందని, ఎవరేమీ అనుకున్న ఇక్కడి ప్రజలకు సేవ చేయడానికే తమ కుటుంబం ఉంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్ రావు, ఐఎన్ టియుసి సీనియర్ నేత బాబర్ సలీం పాషా, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, పి.మల్లికార్జున్, కామ విజయ్, దుబాసి మల్లేష్, కలువల సంజీవ్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువకుడిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి..

- **కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా..**
- **నిందితులెవరో చెప్పాలని కుటుంబ సభ్యులు బంధువుల డిమాండ్..**
- **డీఎస్పీ హామీతో ఆందోళన విరమణ..**

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం లింగన్న పేటలో గ్రామ శివారులో శుక్రవా రం దారుణంగా హత్య చేయబడిన మెండే సతీష్ ను చంపిన నిందితు లను పట్టుకొని శిక్షించాలని, ఎందు కు చంపారని నిందితులు ఎవరో చెప్పాలని , కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ధర్నా చేపట్టారు. 24 గంటలు గడుస్తున్న నింది తులను ఎందుకు పట్టుకోలేదని, హత్య చేసిన నిందితులు ఎవరో చెప్పాలని పోలీసులను పట్టుబట్టారు. మృతుడు సతీష్ కు భార్య భార్గవి 11నెలల బాబు 3 సంవత్సరాల బాబు ఉన్నారని కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయామని కుటుంబం రోడ్డున పడిందని న్యాయం చేయాలని కన్నీరు మున్నీరుగా విలపించారు. సతీష్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు రహదారిపై సుమారు 2 గంటల పాటు ధర్నా చేయడంతో లింగన్నపేటలో ఉత్కంఠం నెలకొన్నది. పోలీసులు అక్కడకి చేరుకొని ఆందోళన కారులను నిధితులను పట్టుకుంటామని శాంతిపజేశారు.

**- నిందితులను 24 గంటల్లో పట్టుకుంటాం..**
యువకుడిని హత్య చేసిన నిందితులను 24 గంటల్లోపు పట్టుకుంటామని ఎవరు ఆందోళన చెందవద్దని డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఆందోళన చేస్తున్న వారికి హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

## నీట్ 2025 ఫలితాల్లో కరీంనగర్ నారాయణ విద్యార్థుల విజయకేతనం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నారాయణ కాలేజ్ విద్యార్థులు ఎస్. సాయిచంద్ 487, ఏ. జగదీష్ 406, బి సంస్కృత 376, కే సంజీవ్ 362 మార్కు లు సాధించి విజయకేతనం ఎగురవేసినారు. ఈ సందర్భంగా కరీంనగర్ నారాయణ జూని యర్ కాలేజ్ అసోసియేట్ డీన్ కే రమేష్ రెడ్డి, ఏజీఎం ఎస్ తిరుపతి సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జీఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డిన్ ఎన్ నటరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులని, అధ్యాపకలని అభినందించారు.

## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు ఆభరణాలు చోరీ

**సూర్య గంగాధర**
గంగాధరలో ఓ వృద్ధురాలు మెడలో నుండి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నమిలిగుండపల్లి గ్రామం వేములవాడ మండలానికి చెందిన గోలి వజ్రమ్మ అనే 80 సంవత్సరాల వృద్ధురాలు తన కూతురు ఇంటికి వెళ్లి తిరిగి తన గ్రామానికి వెళ్తుండగా ఆరోగ్యం బాగా లేదు అని గంగాధర లోని ఆసుపత్రి లో చూపించుకోవడానికి గంగాధర బస్టాండ్ లో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వృద్ధురాలు దగ్గరకు వచ్చి నేను మీ గ్రామ కొత్త పంచాయతీ కార్యదర్శి అని, నేను నీకు పెన్షన్ ఇప్పిస్తాను అంటూ ఆమెను నమ్మించి ఆమె మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, చెవులకి ఉన్న 12 గురియాల బంగారు నగలు 1000 రూపాయల నగదును తీసుకొని పారిపోయినట్లు తెలిపారు. ఇచ్చిన పిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI బీ వంశీ క్రిష్ణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**సూర్య కొత్తపల్లి**



రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి కుటుంబానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ 1,00,08,792/-. (ఒక కోటి 8 వెయిల ఏడు వందల తొంబై రెండు రీపాయల) చెక్కును నేడు జిల్లా కోర్టు లో అందజేశారు. 2022 జనవరి 14న మాచారెడ్డి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ చేయడం మూలంగా ప్రభుత్వ టీచర్ బి.రాము చనిపోయారు. చనిపోయిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు సీనియర్ న్యాయవాది బీమా సాహెబ్ ద్వారా కరీంనగర్ జిల్లా కోర్టులో మోటార్ వాహనాల చట్టం ద్వారా నష్టపరిహారం కొరకు కేసు వేశారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయస్థానం ఆర్టీసీ సంస్థ బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు. అందులో భాగంగానే నగదు చెక్కును చనిపోయిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ అందించారు. బాధితుల పక్షాన వాదించిన న్యాయవాది బీమా సాహెబ్ ను పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందించారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ లీగల్ సేల్ సెక్రటరీ డి.వెంకటేష్ అధ్యక్షతన జరగగా జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటరమణ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, జిల్లా న్యాయమూర్తులు , ఆర్టీసీ పక్షాన వాదించిన న్యాయవాది రాచకొండ ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు శ్రీనివాస్, గిరీష్,పోలీస్ అధికారులు,పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు..

## డివిజన్స్ డిలిమిటేషన్ వచ్చిన అభ్యంతరాలను శాస్త్రీయంగా పరిశీలించాలి

**బీజేపీ నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర పాలక సంస్థలో ఇటీవల చేపట్టిన డివిజన్స్ డిలిమిటేషన్ లో వచ్చిన అభ్యంతరాలను శాస్త్రీయంగా పరిశీలించి అన్ని డివిజన్ లలో ఓటర్ల సంఖ్య 4500 నుంచి 5500 లో ఉండేలా చూసుకునే విధంగా చూడాలని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీలు కుమ్మక్కై డివిజన్ ల డీలిమిటేషన్ హద్దులు మార్చేలా అధికారుల పై ఒత్తిడి తీసుకువస్తున్నారని మా దృష్టికి వచ్చింది అది ఎంత మాత్రమూ సమంజసం కాదు అని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను ఎంఐఎం పార్టీకి కట్టబెట్టే కుట్రలో భాగంగా అధికారులు పావులుగా వ్యవహరించకుండా చూడాలని బిజెపి పార్టీ పక్షాన మిమ్మలను కోరుతున్నాము అని అన్నారు. ఒకవేళ అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి డివిజన్ల డిలిమిటేషన్ ప్రక్రియ కొనసాగిస్తే బిజెపి పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే ఎంఐఎం పార్టీకి లబ్ధి చేకూరేలా డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియ కొనసాగింది, ఇంకా ఇలాంటి ప్రక్రియ కొనసాగకుండా తగిన చర్యలు తీసుకొని పారదర్శకంగా డివిజన్స్ డిలిమిటేషన్ ప్రక్రియ జరపాలని కమిషనర్ను కోరారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

ఆదివారం 15 జూన్ 2025 3


# రాజీ మార్గమే రాజా మార్గం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తగాదాలు కేసుల్లో రాజీమార్గమే రాజా మార్గమ ని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అనేక కేసులను ఇరువర్గాల సమ్మతితో రాజీమార్గం ద్వారా పరిష్క రించు కున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమ న్నారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న అన్ని




సివిల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని సూచించారు. జీవితం చాలా చిన్నదని ప్రజలందరూ ఎలాంటి గొడవల కు తావివ్వకుండా జీవితాన్ని ప్రశాంతంగా గడపా లని కోరారు. జాతీయ లోక్ అదాలత్ విజయాని కి సహకరించడంలో పోలీసులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మీడియా పనితీరును ప్రశ ంసించారు. ఈ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి బి.పుష్పలత, అదనపు ఎస్. పి డి.చంద్రయ్య, డిఎల్ఎస్ఎ కార్యదర్శి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, మేజిస్ట్రేట్లు ఎ.ప్రవీణ్, కె.సృజన, జి.మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.శ్రీ నివాస్ రావు, లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్. భాస్కర్,ఎ.వేణు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీని వాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**సూర్యముస్తాబాద్**



బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి అన్నారు.మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్త లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు ముసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమల వికాసమే లక్ష్యంగా పనిచేద్దాం అన్నారు.ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు అంజా గౌడ్,పట్టణాధ్యక్షులు మెంగని మహేందర్,మండల ఉపాధ్యక్షులు ఏదునూరి గోపి,వరి వెంకటేశ్,చిట్నేని శ్రీనివాస్ రావు,పప్పుల శ్రీకాంత్,కోల క్రిష్ణ, తదితరులు ఉన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రక్తదానం ప్రాణా నంతో సమాన మని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్స వం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రక్త దాన శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లా డుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం ఇచ్చే రక్తం మరొకరి నిండు ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలనే గొప్ప సంకల్పంతో రక్తదానం చేస్తున్న రక్తదాతల స్ఫూర్తిని ఆమె కొనియాడారు. రక్తదానంతో ఎన్నో ప్రయోజ నాలు కలుగుతాయని, గుండె సంబంధిత వ్యాధులు, గొంతు, పెద్ద పేగు క్యాన్సర్లు, సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుందని వెల్లడించారు. రక్తదానం వల్ల దాతల ఆరోగ్య స్థితిని కూడా తెలుసుకునే అవకాశం కూడా లభిస్తుం దని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ అభినయ్ లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పని చేస్తూ...అలరిస్తూ...

**-బహరైన్‌లో తెలంగ'గాణం'**

**-ఆవిర్భావ వేడుకల్లోనే సందడి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



బతుకు దెరువు కోసం గల్ఫ్ బాట పట్టిన రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండ లం పదిరకు చెందిన తాళ్ల పల్లి సురేశ్ అనే యువకుడు పని చేస్తూ, తన పాటలతో అలరిస్తూ సోషల్‌మీడియా వేదికతో గల్ఫ్ గోసలపై, విఫలప్రేమపై, బహరైన్‌లో నిర్వహించే తెలుగోళ్ల వేదికలపై పాటలు రాస్తూ, పాడుతూ ట్రెండింగ్ అవుతున్న తీరుపై సూర్య ప్రత్యేక కథనం ....నాన్నతో అడుగు..పనితో పరుగు....రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిరకు చెందిన తాళ్లపల్లి పర్శగౌడ్ గ్రామంలో భజన కీర్తనలు పాడుతూ, చిడతల రామాయణం చెపుతూ, పలు వీధి నాటకాలు వేయడ ంలో దిట్ట కాగా పర్శగౌడ్ కుమారుడి సురేశ్‌కు గురువై తబలా, పాటలు పాడటం నేర్పించాడు. చిన్నతనం నుంచే పాటను ప్రేమించే సురేశ్ బతుకు దెరువు కోసం 2005లో బహరైన్‌కు వెళ్లాడు. అక్కడ గల్ఫ్ జీవితాలను చూస్తూ వారు పడుతున్న ఇబ్బందులను పాటల రూపంలో రాస్తూ పాడుతూ తన తోటి కార్మికులను అలరిస్తూ ఉండేది. వేదికల నుంచి యూట్యూబ్ వరకు.....బహరైన్‌లో జరిగే పలు వేడుకలైన గణతంత్ర దినోత్సవం, బతుకమ్మ, సంక్రాంతి, ఉగాది పండుగ రోజుల్లో ఏర్పాటు చేసిన వేదికలపై తాను రాసిన పాటలను వినిపిస్తూ తన కళానైపుణ్యాన్ని ప్రదర్శించాడు. 2014లో వాలు కనుల పిల్ల పాటతో యూట్యూబ్‌లో ప్రవేశించి ప్రస్తుతం 40 యూట్యూబ్ చానల్లకు పాటలు రాస్తున్నాడు. గల్ఫ్ జీవితాలపై 'పుణ్య మూర్తులు ఉన్న పుణ్య దేశం ఇదిసి'అప్పుల బాదకు అమ్మ గల్ఫ్ బాట పట్టినానే, పెళ్లి చేసుకున్న ఆరు నెలలకే తిరిగి వచ్చిన కార్మికులపై పాడిన పాటలు గల్ఫ్ జీవితాలను కళ్లకు కడుతున్నాయి. ఆత్మహత్యలపై 'వద్దు రా బలి దానము చేసుకోకురా' అనే పాట, వీటితో పాటు బావా మరదల్ల సయ్యాటలు, ప్రేమ, విఫలపై ప్రేమపై రాసిన పాటలు పలు యూట్యూబ్ చానల్లకు రాసి ఇస్తున్నాడు. ఇటీవల బహరైన్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో బహరైన్ తెలుగు కళాసమితి వారు సురేశ్‌ను అభినందించి సన్మానించారు.



## తడగొండ లో క్షయ వ్యాధి పై అవగాహన

**- టీబీ ముక్త్ భారత్ అభియాన్**

**- డాక్టర్ కార్తీక్**

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండలం లోని తడగొండ గ్రా మం లో క్షయ వ్యాధి పై అవగాహనను టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగం గా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఆర్. కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు.అనంతరం డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలికా వ్యాధులు, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు .టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 84 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ చేశామని 22 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు. 7 మంది సింటా మెటిక్ వాళ్ళని ఎక్సరే వేములవాడ ఏరియా హాస్పిటల్ కు పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచి తం గాపరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వ నున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, సూపర్‌వైజర్లు, శశికుమార్, హేమలత, గంగాధర్, లింగం కుమార్, అశోక్, ఏఎన్ఎం వసంత, ఉష, శ్యామల, ఆశలు సునీత, అనసూర్య, లత, సిహెచ్ బాబు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్ర ంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృ ద్ధికి హైదరాబాద్ కు చెందిన భక్తులు ఆకుల మీనకుమారి - దుర్గరాజ్ దంపతులు 25 వేల రూపాయల విలువగల వెండి వస్తువులను అందించారని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారికి కోర మీసం, పట్టె నామాలు, బంగారు బొట్టు బిల్లా, వెండి చెమ్ములు దాదాపు 25వేల రూపాయల విలువ గల వస్తువులు విరాళం అందించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆకుల మీన కుమారి - దుర్గ రాజు దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ కొమిరే శంకర్ శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పిప్పరి మోహన్, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజార్లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ కోసం జూన్ 12 నుంచి జూలై 11, 2025 వరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి మురళీనాయక్ శనివారం తెలిపారు.14 ఏళ్లు నిండినవారు పదవ తరగతికి,15 సంవత్సరాలు నిండినవారు ఇంటర్మీడియట్‌కి అర్హులు. ఫెయిలైన వారు లేదా చదవలేకపోయినవారు,ఈ అవకాశాన్ని వినియో గించుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ ధర్మారం 94915 60739 నంబర్ కు సంప్రదించగలరు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 15 జూన్ 2025 4


అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ప్రాణదాత కటుకం గణేష్‌కు ఘన సన్మానం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల



ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 3వేల మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృత్రిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్, ఐఎంఏ పట్టణ అధ్యక్షుడు డా.గంగా సాగర్, ప్రధాన కార్యదర్శి డా.రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగా సాగర్ మాట్లాడుతూ. 18 సంవత్సరల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చేయవచ్చని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, రక్తదాతలు, రక్తదాన సంధానకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదు

- అడిషనల్ ఎస్పీ భీమ్ రావు
- పదవి విరమణ పొందిన హెూం గార్డ్‌కి ఆత్మీయ వీడ్కోలు

**సూర్య జగిత్యాల**



పోలీస్ శాఖలో హెూం గార్డ్‌గా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామస్వామిని జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారన్నారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసినా కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు, ఎస్సై సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా విద్యార్థులకు ప్రభుత్వ క్రీడా పాఠశాలలో, దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, తల్లి దండ్రులకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల ఎంపిక కోసం ఆసక్తి కలవారు ఆన్లైన్, ప్రభుత్వ ఈమేలుకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు https://tgss.telangana.gov.in,దరఖాస్తులు తప్పనిసరిగా సమర్పించాలని విద్యార్థులకు తెలిపారు,దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించుటకు చివరి తేదీ 15-06-2025, సాయంత్రం5:00 వరకు. కోరుట్ల మండల స్థాయి ఎంపిక తేదీ 17-06-2025 మంగళవారం ఉదయం 9:00కు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కోరుట్లలో ఎవరైతే ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించినారో వారికి మాత్రమే ఎంపిక పోటీలు నిర్వహించబడుతాయని మండల విద్యాధికారి నరేషం తెలిపారు. మరిన్ని వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, చరవాణి నెంబర్ 9948765002,జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల బాలురు, విజయ్ కుమార్,చరవాణి నెంబర్ 9951518737,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐలాపూర్‌లను సంప్రదించగలరు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రక్త దానం మహాదానం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో రక్తదానం చేస్తున్న 12 మందిని సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రక్త వర్గాలను కనుక్కున్న శాస్త్రవేత్త లాండ్ స్టీనర్ జయంతిని పురస్కరించుకుని ఏటా జూన్ 14 న ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. ప్రాణాపాయంలో ఉన్న తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే వారిని గౌరవించి వారికి కృతజ్ఞతలు తెలుపడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం మన దేశంలో 47,81 లక్షల నమోదిత రక్త దాతలున్నారన్నారు. ఆరోగ్యవంతమైన వారు ప్రతి 3 నెలలకు ఒక సారి రక్త దానం చేయొచ్చని,ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు, కే.సత్యనారాయణ, దిండిగాల విఠల్, సింగం గంగాధర్, నారాయణ, దేవేందర్ రావు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌లో ఏకమైన జంట

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల కోర్టు ఆవరణంలోని జూనియర్ సివిల్ జడ్జి కసుల పావని ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో ఏకమైన ఎస్‌యు జంటను మామిడిపల్లి హరిణి దంపతుల మధ్య రాజీ కుదుర్చడం ద్వారా వారు తిరిగి ఏకమయ్యారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, జాయింట్ కార్యదర్శి చిలివేరి రాజ శేఖర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానందం నేతతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్‌కు రైతుల వినతి

**సూర్య-కథలాపూర్**



తక్కల్లపల్లి గ్రామ శివారులోని ఒర్రె పై కల్వర్టు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని శనివారం రైతులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. తక్కల్లపల్లిలోని ఉదుకమ్మ చెరువు, పాడి చెరువు, పొలాల నుండి వచ్చేఅధిక నీరు ఈ ఒర్రె వెంబడి వెళ్లడంతో గతంలో నిర్మించిన కల్వర్టు తెగిపోవడంతో వర్ష కాలంలో అటు వైపు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆకల్వర్టు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ ఆధ్వర్యంలో రైతులు కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. దీనికి ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు దమ్ము లింగా రెడ్డి, పొన్నం నరేందర్, చిలివేరి రమేశ్, మేడిపల్లి రాజ రెడ్డి, కొప్పర తిరుపతి, మిట్టపల్లి ప్రకాష్, ఏలేటి వెంకట్ రెడ్డి, కుర్మ రవి, అదునాల సాయాబు, గుగ్గిళ్ల శివరాజం,లక్ష్మి నర్సయ్య ఉన్నారు.

## మంత్రి అడ్లూరి కి శుభాకాంక్షలు తెలిపిన కొమిరెడ్డి

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య,పట్టణ కాంగ్రెస్ నేత ఖమ్మం నాగరాజు, సోమిడి శివ కుమార్, వెంకట్రావుపేట మున్నూరు కాపు సంఘ ప్రతినిధి ఏషాల శేఖర్ రెడ్డి, బండలింగాపూర్ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ నోముల కృష్ణమూర్తి,రశిత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుడికాలపు ఈశ్వర్ రెడ్డి, యుసుఫ్ నగర్ కాంగ్రెస్ నేత పులి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ యువ నాయకుడు వెంకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**సూర్య - కథలాపూర్**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధ కృష్ణ ముఖ్య మంత్రిని కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తు,నియోజక వర్గ అభివృద్ధికి దోహద పడుతున్న ఆది శ్రీనివాస్‌కు త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో తప్పకుండా చోటు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# రాజీ మార్గమే... రాజ మార్గం...

## - లోక్ అదాలత్‌లతో సమన్యాయం - జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

**సూర్య- సుల్తానాబాద్**

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం



అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 467 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోయిని భూమయ్య, ఏజీపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 359 కేసుల పరిష్కారం

## - సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని

**సూర్య మంథని**

మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంథని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 359 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వి.భవాని మాట్లాడుతూ, క్షణికావేశంలో వచ్చే తగాదాలు తీవ్రతరం కాకుండా రాజి మార్గమే రాజమార్గంగా లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూ తగాదా కేసులు ఎక్కువగా ఉన్నాయని వాటిని రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయ సహకారంతో పరిష్కరించు కోవాలన్నారు. భార్యాభర్తల గొడవలు పోలీస్ స్టేషన్లకు, కోర్టుల వరకు రాకుండా కుటుంబ పెద్దల మధ్య పరిష్కరించుకోవాలన్నా




రు. చెక్ బౌన్స్ కేసులలో బాధితులకు న్యాయం అందించేలా న్యాయస్థానాలు పనిచేస్తాయన్నారు. కోర్టులో పిటిషన్లు వేసే ముందు మండలి లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు. స్థిరాస్తులు, చరాస్తులు కొనే ముందు లీగల్ సలహాదారులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలను తహసిల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అనురాధ, ఏజీపీ ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి, లోక్ అదాలత్ మెంబర్ సుభాష్, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, కటకం శ్రీనివాస్, మంథని సీఐ బి.రాజు గౌడ్, ఎస్సై డి. రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, రామగిరి ఎస్సై చంద్ర కుమార్, కమాన్పూర్ ఎస్సై ప్రసాద్, సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శివాలయం వీధిలోని యాదవ నగర్‌లో రూ 5 లక్షల నిధులతో నిర్మించబోయే సిసి రోడ్డు పనులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలు ప్రారంభించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సద య్య, మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు మాదాసి సతీష్, బంగారి రమేష్, మొగిలి సదానందం, మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, నాయకులు పాల రాజేశం, తాండ్ర సురేష్, రామచంద్రం, వంశీ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మార్కెటింగ్ జీఎంగా శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మార్కెటింగ్ మూమెంట్ సీఎంగా తాడబోయిన శ్రీనివాస్‌ను నియమిస్తూ శనివారం యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన శ్రీరాంపూర్ డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టు ఏజీఎం గా విధులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుతం పని చేస్తున్న జీఎం ఎన్.వి.రాజశేఖర్ ఈ నెల పదవి విరమణ పొందుతున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌ను హైదరాబాదు ప్రధాన కార్యాలయంకు బదిలీ చేశారు.

## సింగరేణి డైరెక్టర్ (పా)గా గౌతమ్ పొట్రు బాధ్యతల స్వీకరణ

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా నియమితులైన గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ,కె. వెంకటేశ్వర్లు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం.సుభాని,జీఎం మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ మండల యూత్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ధర్మపురి శాసనసభ్యులు ఇటీవల రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ రాష్ట్ర మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ, తాండ్ర సురేష్, బండెల శ్రీనివాస్, సోన్నాయిటెంకం ప్రేమ్ సాగర్, దారంగుల రాజ్ కుమార్, మర్యాదపూర్వక కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోకే అందించి గజమాలతో సత్కరించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల అభివృద్ధి కోసం తమ వంతుగా సహకరించాలని ఈ సందర్భంగా యూత్ నాయకులు మంత్రిని కోరారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం రక్తదానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఏనుగుల జగన్ జ్ఞాపకార్థం స్నేహితులు రక్తదానం చేశారు. వారిలో కొడపత్రి శ్రావణ్, చక్రపు రాజ్ కుమార్ , అజయ్, ప్రసాద్, తిరుపతి, ఆదిత్య, సాయి కుమార్, ప్రశాంత్, సాగర్, నరేష్, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతను పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి ఇంటి మూలం మలుపు వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతను శనివారం కాంగ్రెస్ నాయకులు పూడ్చి వేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడడంతో వాహనాలకు అంతరాయం కలగడంతో పాటు పలు వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గమనించిన కాంగ్రెస్ నాయకులు సిమెంట్ కాంక్రీట్ తో గుంతను పూడ్చి శబాష్ అనిపించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రజలతోపాటు వాహనదారులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం చేయండి - ప్రాణదాతలుగా నిలువండి

**- నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం**

**- 10 సార్లు రక్తదానం చేసిన దామ రమేష్**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

శనివారం రోజున గోదావరిఖనిలో ఏరియా హాస్పిటల్‌లో సింగరేణి కార్మికుడు దామ రమేష్ రక్తదానం చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమంతో ఆదర్శంగా నిలుస్తూ 10 సార్లు రక్త దానం చేసి ప్రాణాలను కాపాడిన రక్తదానం మన సింగరేణి కార్మికుడు దామ రమేష్ యువతకి స్ఫూర్తి ఇస్తాడు రక్తదానం గొప్ప దానం, రక్తదానం చేయండి, ప్రాణాలను నిలపండి.

## క్యాన్సర్ బాధితునికి పోలీస్‌ల అండ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర భూమయ్య గొంతు క్యాన్సర్‌తో బాధపడుతుండగా శని వారం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎస్.ఐ కాంపల్లి నారాయణ బాబు, అతని మిత్రులు ఈదునూరి స్వామి ఎ.ఎస్.ఐ, అసంపల్లి శంకర్ హెచ్‌సి, మంగాని రాజయ్య హెచ్‌సి, అలీ హెచ్ సిలతో పాటు కత్తర రవీందర్,తాండ్ర అంజిలు రూ.6000ల ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక పరిస్థితి బాగా లేక వైద్యం చేయించుకునే విషమ పరిస్థితిలో మగ్గుతున్నామని దాతలు ఆదుకొని ఎంతో కొంత ఆర్థిక సహాయం అందజేయాలని అతని భార్య కౌసల్య వేడుకొంది.

## రోడ్డు ప్రమాదంలో అండర్ మేనేజర్ మృతి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



రోడ్డు ప్రమాదంలో సింగరేణి అధికారి మృతి చెం దిన ఘటన 8వ కాలనీలో శనివారం చోటు చేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్జీ-2 ఓసీపీ-3 రిలే బీలో అండర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉప్పుటి రమేష్ బాబు (35) చిల్డ్రన్స్ పార్క్ నుండి పోస్ట్ ఆఫీస్ రోడ్డు గుండా ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న ఓ పాపను తప్పించబోయి బైక్ అదుపు తప్పడంతో డివైడర్‌కు బలంగా తాకాడు. దీంతో తలకు బలమైన గాయాలై తీవ్రరక్త స్రావం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం 15 జూన్ 2025 6 పేజీ




# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

- అందరి సహకారంతోనే నిజామాబాద్‌ను ముందంజలో నిలుపగలిగాం
- వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్‌లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్‌గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు.అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. (మిగతా 10లో)



### సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం

# నరేంద్ర మోడీ సొంతం

- అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం
- ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు,
- ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాలు బీజేపీ విజయాలు
- రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై పోటో ప్రదర్శన(ఎగ్జిభిషన్) ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ ప్రదర్శనని శనివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది.అనంతరం వికసిత భారత్ – 2047లక్ష్యంపై బిజెపి కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకొని నాయకుడు మోదీ అని (మిగతా 10లో)



# భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ
- మోపాల్, నడిపల్లి రైతు వేదికలు పరిశీలన



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్ధవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆయన నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయాన్ని, సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో అప్పీల్, (మిగతా 10లో)

### రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన

# బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్, ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్నారుతెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరంనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వలన ఈ ప్రత్యేక అవార్డు పొందడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతి జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త (మిగతా 10లో)


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

బుర్ర మోహన్ గౌడ్ (సీఈఓ)

పాలకవర్గ సభ్యులు

సింగిల్ విండో సొసైటీ కార్యాలయం

పెద్దమల్లారెడ్డి.. బిక్కనూర్ మండలం




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం 15 జూన్ 2025 పేజీ 07

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పలు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం, లోక్ అదాలత్ ద్వారా తమ




విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

రిమ్స్ ను సందర్శించిన

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

- విధులకు గైర్హాజరు అయినా వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- ఆస్పత్రిలో పరిశుభ్రతపై ఆగ్రహం..
- పిడుగు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ




---

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్

## నిలిపివేయాలి

- కాంగ్రెస్ బోథ్ నియోజవర్గ ఆదే గజేందర్

2 లో



---

కష్టానికై దక్కే

## ప్రతిఫలానికై

## కార్మికుల ఎదురు చూపులు


3లో




---

# రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : ఏదైనా ప్రమాదంలో గాయపడిన,అత్యవసర సమయంలో రక్తం అవసరమైన సందర్భంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఒకరికి రక్తదానం చేస్తే ప్రాణం కాపాడిన వారం అవుతామని ఆయన తెలిపారు.ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని,రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు.ప్రమాదాల బారిన పడిన సమయంలో గర్భిణీలకు తలసేమియా కొన్ని రకాల ఆపరేషన్ల కు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని,జిల్లా లో గొప్పగా చెప్పుకోవాలంటే స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం, అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఆదిలాబాద్ రిమ్స్ కళాశాల లోని బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని, అందుకు స్వచ్ఛంద సంస్థల కీలక పాత్ర ఎంతో ఉందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వహించడం వల్ల రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ కు గొప్ప పేరు తెలంగాణ




రాష్ట్రం వ్యాప్తంగా వచ్చిందని కొనియాడారు. రక్తదానం పై మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం రక్తదాన దినోత్సవ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు, రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్,ఆర్ ఎం ఓ సాయి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణ, అబ్దుల్ అజీజ్, పసుపుల రాజు, రామచంద్ర మహాత్మా, హేమావతి, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



---

## అసంపూర్తి బ్రిడ్జిలతో రైతులు పరేషాన్

### - రైతుల విత్తనాలు నీళ్లపాలు.

బేల, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్ : అంతరాష్ట్ర రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. కురుస్తున్న వర్షాలకు నీరు మొత్తం రైతుల పొలంలో చేరి చెరువుల తలపిస్తున్నాయి. ఈ సందర్భంగా



సిర్సన్న గ్రామ రైతులు మాట్లాడుతూ అంతా రాష్ట్ర రహదారి కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు నెమ్మదిగా చేయడం వల్ల రైతుల యొక్క పంట పొలాలు వర్షానికి దెబ్బతింటున్నాయని మండిపడుతున్నారు. రెండు రోజుల కిందట ఇరవై ఎకరాల పొలంలో వేసిన పత్తి, సొయా విత్తనాలు నీళ్ళ పాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంట పొలాల్లోకి నీరు చేరడంతో పొలంలో ఉన్న బోరుబావులు కూలిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు సదరు గుత్తేదారు వెంటనే పూర్తి చేసేలా ఉన్నత అధికారులు చొరవ చూపాలని అన్నారు. నష్టపోయిన విత్తనాలకు నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు డిమాండ్ చేశారు.

## నూతన ఎఫ్డిఓగా రామ్మోహన్ నియామకం

జన్నారం, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్ :

జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్గా రామ్మోహన్ ను నియమిస్తూ



ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకాలం పాటు ఎఫ్డిఓ గా పని చేసిన సిరిపురం మాధవరావు హైదరాబాదుకు బదిలీ కావడంతో అప్పటినుంచి గత 21 నెలలుగా మంచిర్యాల డిఎఫ్ఓ శివ్ ఆసిస్ సింగ్ ఇన్చార్జి ఎఫ్డిఓ గా విధులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ దూలపల్లి అకాడమీలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఆర్ఓ రామ్మోహన్ కు పదోన్నతి కల్పిస్తూ ఎఫ్డిఓ గా జన్నారంకు బదిలీ చేస్తూ పిసిసిఎఫ్ సువర్ణ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు మూడు రోజుల్లో ఎఫ్డిఓ రామ్మోహన్ బాధితులు స్వీకరించనున్నారు.

## రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

- జొన్నల డబ్బులకోసం ఇంకెన్ని రోజులు వేచి చూడాలి

సీపీఐ నాయకుల డిమాండ్

అదిలాబాద్: (,బోథ్ ) జూన్ 14 మేజర్ సూర్య న్యూస్

బోథ్ మండల కేంద్రంలో ఆర్థిక సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు తమ ప్రేమతో తమ పంటభూమిలో సాగుచేసిన జొన్న పంటని గత నెల రోజుల క్రితం మార్కుఫెడ్ ఆధ్వర్యంలోని పిఏసిఎస్కి జొన్నలు అమ్ముకున్న రైతులకి ఇంత వరకు తమా బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు జమ చేయలేనటువంటి రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా రైతుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని రైతులకు జొన్నల డబ్బులు తొందరగా ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ కోరుతుంది రుణమాఫీ కాకా, సకాలంలో పంట పెట్టుబడి కింద ఆర్థిక భరోసా సహాయం అందక, మరొక పక్క బ్యాంక్ పంట రుణాలు సరైన సమయంలో అందక పోవడంతో రైతులు తమ ఆర్థిక స్థితి బాగాలేకపోవడం మూలంగా తాను కష్టపడి పండించిన జొన్న పంటని అమ్ముకున్న ఇప్పటి వరకు జొన్నల డబ్బులు జమ కాలేటువంటి పరిస్థితిలో రైతుల చేతిలో డబ్బులు లేక ప్రస్తుత పరిస్థితిలో పంట భూమిలో విత్తనాలు కొనుక్కొని విత్తనాలు వేసుకునే సమయనికి రైతుల చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎకరానికి 15000 డబ్బులు జొన్నల డబ్బులు కోసం వేయి కళ్ళతో కనులతో వేచి చూస్తున్నా రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు జమ చేయాలని త్వరగా సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ రెండు,మూడు రోజులలో డబ్బులు జమచేయలేకపోతే రైతులతో కలిసి రోడ్ మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు బి గోవర్ధన్ ఎల్ నరేష్.కార్తీక్. మున్నిష్. పి సంతోష్. పాల్గొనడం జరిగింది

## సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేకమైన వీడియోలు అప్లోడ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు.సీఐ బండారి రాజు

ఆదిలాబాద్ (ఇచ్చోడ)జూన్ 14,సూర్య మేజర్ న్యూస్

ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ వాడకం ఇంటర్నెట్ వాడకం



పెరిగిపోయిన సందర్భంగా యువకులు మంచి మార్గంలో కాకుండా చెడు మార్గంలో పయనిస్తూ వక్ర బుద్ధితో చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని అందులో భాగంగానే చైల్డ్ పోర్న్ వీడియోలను ఇతరులకు పంపిస్తూ పైశాచిక ఆనందంలో మునిగి తేలుతున్నట్టు యువత సక్రమమైన మార్గంలో పయనించాలని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు. శనివారం ఇచ్చోడ సిఐ బండారి రాజు ఒక ప్రకటన విడుదల చేసారు. ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం మరియు ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ మరియు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా నిందితులను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 13 వ తారీకున సాయంత్రం 6 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఒక వ్యక్తి నిందితుడు ఠాకూర్ సూర్య సింగ్ని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని, అదేవిధంగా నేరేడుగొండ పోలీస్ స్టేషన్ నందు కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియా నందు అప్లోడ్ చేసిన కారణంగా అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి మరియు ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రిమ్స్ ను సందర్శించిన

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా

- విధులకు గైర్హాజరు అయినా వారిపై చర్యలు

తీసుకోవాలని ఆదేశం- ఆస్పత్రిలో పరిశుభ్రతపై ఆగ్రహం

- పిడుగు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ

ఆదిలాబాద్ ప్రతినిధి జూన్ 14 సూర్య మేజర్ న్యూస్

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను



ముందుగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు.వారి ఆరోగ్య స్థితిగతులను వైద్యులను అడిగి తెలుసుకొని,మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.అనంతరం ఎమర్జెన్సీ వార్డును సందర్శించిన ఆయన మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రత పాటించక పోవడంతో వైద్య సిబ్బంది,రిమ్స్ డైరెక్టర్ పర్యవేక్షణ లోపంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రోగులను పరిశీలించే టైంలో వైద్యులు ఎవరెవరు ఉన్నారని ఆయన ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, వైద్యులు సమయానికి వస్తున్నారా.. లేదా అని అక్కడ ఉన్న సిబ్బంది ని అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో కేసిట్ లను తెప్పించి.. ఏ వైద్యులు ఎప్పుడు వస్తున్నారో ఆరా తీసి, విధులలో నిర్లక్ష్యం వహించిన వారి పై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వరకట్న వేధింపుతో నవ వధువు ఆత్మహత్య

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

ఇటీవలే పెళ్లి చేసుకుని అత్త వారింటికి వెళ్ళిన మహిళా ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖానాపూర్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన దుండగుల శైలజకి అదే గ్రామానికి చెందిన అల్లేపు రాజేష్ తో గత 3 నెలల క్రితం వివాహం చేశారు. గత కొద్ది రోజులుగా అదనపు కట్నం కోసం శైలజ ను తరచూ భర్త రాజేష్ మరియు వారి కుటుంబ సభ్యులు వేధించడంతో శుక్రవారం రాత్రి సుమారుగా 11 నుండి 12 గంటల ప్రాంతంలో ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది అని తెలిపారు. శైలజ వాళ్ళ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుగురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

## సీపీఆర్పై గ్రామస్తులకు అవగాహన

వాంకిడి, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్

వాంకిడి మండలంలోని సామెల గ్రామంలో శనివారం సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్)పై అవగాహన సదస్సును వాంకిడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ, "ఒకరు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలినపుడు సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు. అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ కొనసాగించటం అత్యవసరం. సకాలంలో ప్రథమ చికిత్స అందితే ఒక ప్రాణాన్ని కాపాడినవారమవుతాము," అని పేర్కొన్నారు.ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా సీపీఆర్ చేసే విధానాన్ని పోలీస్ అధికారులు గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంత్రిగా తొలిసారి విచ్చేసి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి గజమాలతో ఘన స్వాగతం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అందజేస్తామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ వచ్చిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి పురపాలిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సింగరేణి కార్మిక విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం భగత్ సింగ్ నగర్, గంగాకాలనీ మీదుగా సూపర్ బజార్ సెంటర్ నుండి రామాలయం అమర వీరుల స్థూపం వరకు నాయకులు, కార్యకర్తలు మంత్రికి స్వాగత ర్యాలీ నిర్వహించారు. రామాలయం చౌరస్తాలో నిర్వహించిన సభ సమావేశంలో మంత్రి వివేక్ మాట్లాడారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నానని, మంత్రిగా మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నంబర్ వన్ నియోజకవర్గంగా చెన్నూరును తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం క్యాతనపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించామన్నారు.



క్యాతనపల్లి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చేస్తానని, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఇతర అభివృద్ధి పనులు పట్టణంలో కొనసాగుతున్నాయని తెలియజేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. త్వరలోనే స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ నిర్మిస్తామని, జీవో నంబర్ 76 ద్వారా సింగరేణిలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు లేకుండా నిష్పక్షపాతంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టానికి దక్కే
# ప్రతిఫలానికై
## కార్మికుల ఎదురుచూపులు

### - ఈ నెలలో సింగరేణి సంస్థ లాభాల ప్రకటన చేసేనా ?- కార్మికులకు ఈ సారైనా 35 శాతం దక్కేనా..?

మందమర్రి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్. తెలంగాణకు కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ సింగరేణి సంస్థ గత 20 సంవత్సరాలుగా లాభాల బాటలో విరాజిల్లుతుంది. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాటలో పయనించినందుకు ఆనాటి పాలకులు యూనియన్ నాయకులు కలిసి వారి కష్టాన్ని గౌరవిస్తూ లాభాల్లో వాటాను కార్మికులకు ఇస్తూ గౌరవించడం జరుగుతుంది. ఈ నెల నుండి విద్యా సంవత్సరం మొదలవుతున్నందున లాభాలు ఎప్పుడు ప్రకటిస్తారో, ఎంత వాటా వస్తుందోనని కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ఆశాజనకంగా ఉత్పత్తి సాధన

ప్రతి సంవత్సరం కార్మికుల సంఖ్య తగ్గుతున్న ఉత్పత్తిని మాత్రం కార్మికులు పడిపోనీయకుండా అధికారుల సూచన మేరకు కష్టపడి పనిచేస్తూ ఉత్పత్తిని పెంచుకుంటూ పోతున్నారు. 2022-23 తో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరం 72 మిలియన్ టన్నుల లక్ష్యం అనుకున్న మేర 100% ఉత్పత్తి సాధించకపోయినా మార్కెట్లో బొగ్గుకు ఉన్న డిమాండ్ మేరకు లాభాలు బాగానే వచ్చే అవకాశం ఎంతైనా ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి తగ్గిన అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు రానున్న వర్షాకాలన్ని సైతం అంచనా వేసి ఉత్పత్తికి ఇప్పటినుండే ముందస్తు ప్రణాళికలను రచిస్తూ ముందుకు సాగుతున్నారు.

### సంస్థ లాభాలకై కార్మికుల కష్టాలెన్నో

సంస్థ కోసం రక్తాన్ని ధారపోసి బొగ్గు



ఉత్పత్తి తీసి తమ సంస్థను లాభాల్లోకి నడిపిస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే వాటాతో తమ కష్టాన్ని ప్రతిఫలాన్ని చూసుకొని ఆనంద పడతారు. వాటా ప్రకటించినప్పుడు లక్షల్లో వస్తుందని ప్రచారం చేస్తున్న కొందరు తాము ఎంత కష్టపడుతున్నామో ప్రచారం చేయకపోవడం, ఆ ఉత్పత్తిలో భాగంగా అసువులు భాసే కార్మికులను గుర్తించకపోవడం చాలా బాధాకరమని పలువురు కార్మికులు వాపోతుంటారు. 20 సంవత్సరాలు భూగర్భంలో పనిచేసిన కార్మికులకు సర్ఫేస్లో పనిచేయడానికి అవకాశాలు రాక తమ ముందే ఉద్యోగాల్లో చేరిన కొందరు యువకులు రాజకీయ నాయకుల అండదండలతో, మరికొందరు యూనియన్ నాయకులు అంటూ పై పైన గాలికి తిరుగుతున్న వారి పనిని సైతం వృద్ధ కార్మికులు పనిచేస్తూ సంస్థను లాభాల్లోకి తీసుకువస్తున్నారు. పళ్ళున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్టుగా పనిచేస్తున్న కార్మికులకే బెదిరింపుల లెటర్లు వస్తున్నాయి. కానీ అలోకగా పైన తిరుగుతున్న వారిని అధికారులు ఎందుకో వదిలేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు వాపోతుంటారు.

### ఈసారైనా తొందరగా లాభాలు చేతికందేనా...?

ఇప్పటికే కొత్తగూడెంలో లాభాలను నిర్ణయించే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఈ నెల చివర్లో లాభాలు ప్రకటించి త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు ముందు కార్మికులకు వాటా చెల్లించడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్టు తెలుస్తుంది. ఏఐటీయూసీ, ఐఎన్టియుసి ప్రతిపక్షంగా ఉన్నప్పుడు 35% వాటా అడిగిన నేడు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచినా గత సంవత్సరం 35% వాటా ఇప్పించకపోవడంతో కార్మికులు గుర్రుగానే ఉన్నారు. ఈ సారైనా గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీలు కలిసి కార్మికులకు ప్రతిపక్షంలో ఉండగా 35శాతం డిమాండ్ చేసిన మేరకు ఇప్పించి కార్మికుల మన్ననలు పొందుతారు లేదో వేచి చూడాల్సిందే.

### 35 శాతానికి తగ్గకుండా కార్మికులకు లాభాలు చెల్లించాలి - ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ

సింగరేణి ఆర్జించిన లాభాల్లో కార్మికుల కష్టార్జితం ఉన్నందున గతంలో 32 శాతం




లాభాల వాటాను కార్మికులకు ఇచ్చినప్పటికీ ఈ సంవత్సరం 35 శాతం తగ్గకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలి. కార్మికులకు ఇప్పుడైనా, ఎప్పుడైనా చెల్లించాల్సిందేనని.. స్కూలు పిల్లల ఫీజుల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని ముందస్తుగా లాభాల వాటాను 35 శాతం కార్మికులకు చెల్లించాలి.

### కార్మికుల కష్టానికి తగిన వాటా చెల్లించాలి - సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి

సంస్థను లాభాల్లోకి తీసుకురావడానికి కార్మికులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, ప్రతిపక్షంలో ఉండగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 35శాతం డిమాండ్ చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నేడు 35% వాటా ఇప్పించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కార్మికులకు లాభాల వాటాను నెల లోపల చెల్లించాలని సిఐటియు యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాము.



## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి
### - కాంగ్రెస్ బోథ్ నియోజవర్గ ఆడే గజేందర్

అదిలాబాద్ (,బోథ్ ) జూన్ 14 మేజర్ సూర్య న్యూస్

తాడిత పీడిత వర్గాల నాయకుడు మైలారపు ఆడేల్లు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు శనివారం ఆపరేషన్ కగార్ లో భాగంగా బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయిన బోథ్ మండలం పోచ్చేర గ్రామానికి చెందిన మైలారపు ఆడేల్లుఏభాస్కర్ కుటుంబాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడి దాదాపు 33 సంవత్సరాలు అజ్ఞాతవాసం ఉంటూ దండకారణ్యంలో పేదలకు పోడు భూముల పంపిణీ, విద్య పై అవగాహన పెంచిన వ్యక్తి ఆడేల్లు అని పేర్కొన్నారు ఆయన మరణం తీవ్రంగా బాధించిందని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు అనంతరం వారి సోదరులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు మరియు అదే గ్రామం కి చెందిన గుమిద్యాల నర్సయ్య కుటుంబం ను పరమశించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్%ဖ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతన్న ,బోథ్ మాజీ ఎంపీటీసీ మహేందర్,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు ఇట్టేడి రాజు రెడ్డి,గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, చెట్లపల్లి అనీల్, మోహమ్మద్, రవి ,గడ్డల నారాయణ,అబుద్, శివకాంత్, ప్రవీణ్, శేఖర్, గుండ్ల బోజన్న, నాగేందర్ ,అన్నమయ, వంశీ రెడ్డి, ప్రవీణ్ ,రాజేశ్వర్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, రాజేశ్వర్, ఆశన్న, గంగారెడ్డి, ప్రభాకర్, నారాయణ, స్వామి, నవీన్, సాగర్, ప్రవీణ్, సుభాష్, గంగన్న, డి రాజేశ్వర్, రాము, సురేష్, కమల్, తిరుపతి, భూమేష్, నడిపి గంగయ్య, ఎం ప్రభాకర్, బి రాజు, కే నగేష్, క్రాంతి, కరుణాకర్, అనిల్, ఏం అడిల్లు, పి చిన్నయ్య, రంజిత్, డి రాజు, డి వినీత్, రాజేశ్వర్, యువ నాయకులు యండి సద్దాం, మౌలానా ,గజ్జెల అశోక్, సింగారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రం సుగుణక్కను సన్మానించిన ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి

ఆదిలాబాద్ (ఉట్నూర్)జూన్ 14,సూర్య మేజర్ న్యూస్

టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఆత్రం సుగుణక్కను కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క నివాసంలో పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు సుగుణక్కకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతనిలి కలిసి కట్టుగా పని చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని సుగుణక్క వారికి సూచించారు.

## అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని సుర్జాపూర్, కడెం, బెల్లాల్ 33/11 సబ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే గ్రామాలకు మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ సబ్‌స్టేషన్ ఏఈ రాంసింగ్ అన్నారు. శనివారం సబ్ స్టేషన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా 33/11 కేవీ వైర్లను ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందిచే తొలగించారు. దీంతో ఖానాపూర్, కడెం మండలాలకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. వానాకాలం దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మత్తులు చేపట్టినట్లు ఏఈ తెలిపారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి
### - సుందరీకరణ పనులను కూల్చివేయడంపై ఫిర్యాదు

ఆదిలాబాద్ ప్రతినిధి జూన్ 14 సూర్య మేజర్ న్యూస్


ఆదిలాబాద్ పట్టణంలో తమ ప్రభుత్వంలో గతంలో చేపట్టిన పలు అభివృద్ధి,సుందరీకరణ పనులను కూల్చివేయడంపై మాజీమంత్రి జోగురామన్న అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతిపత్రం అందించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఏ ప్రాతిపదికన కూలుస్తున్నారో తెలియచేయాలని కోరారు. టెక్నీకల్ రోడ్ సేఫ్టీ కమిటీ ప్రతిపాదనలా లేదా ఏదైనా శాఖ ఆదేశాల మేరకు ప్రధాన కూడళ్లను కుదిస్తున్నారో స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ విషయమై కమిటీ ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా కలెక్టర్ చొరవ చూపాలన్నారు. కూడళ్ల కూల్చివేత చర్యలతో ప్రజాధనం వృధా అవుతుండడం తో పాటు... గత ప్రభుత్వంపై దుష్ప్రచారం జరిగే ఆస్కారం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వ విధానాల్లో స్పష్టత లేదన్నారు.ఇందులో నాయకులు అశోక్ స్వామి,హైమద్, పందిరి భూమన్న,వెనుగంటి ప్రకాష్, దమ్మ పాల్, కొండ గణేష్,మోబిన్,సాయి ప్రణయ్,మోసిన్ ఖాన్, అన్నెలా వసంత్, మహేష్. తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు
### - నరేష్ జాదవ్

గుడిహత్నూర్ ,జూన్ 15మేజర్ సూర్య న్యూస్:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఏఐసిసి సభ్యులు నరేష్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని తోషం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్యాల కరుణాకర్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ముంజురు



పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించిన ఈ ఒక్క పేదోనికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన సంవత్సరంలోనే పేదలకు ఇల్లు ఇచ్చి వారికి ఆసరా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నాయకులు అరిఫ్ ఖాన్, జమిల్, కోట్నాక్ రమేష్,జాలీం, చంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

(6 పేజి తరువాయి)

ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రెటరీ గా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కలెక్టర్‌గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్ర జొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్ధవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తిస్తూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్నఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు ఉద్యోగ సంఘాల జె ఏ సి చైర్మన్ అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం, లారీ కంటైనర్ ఢీ

**- భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలు**



**సూర్య, నాగిరెడ్డి పేట,**

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం ,లారీ కంటైనర్ ఢీకొని భార్యా భర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన ఒడ్డే చిన్న గాలయ్య , తన భార్య సిద్ధవ్వతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై మండల కేంద్రంలో వెళుతుండగా మెదక్ వైపు నుంచి ఎల్లారెడ్డి వైపు వెళుతున్న మహారాష్ట్రకు చెందిన కంటై నర్ లారీ మండల కేంద్రంలోని ఇండియ న్ పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం, కంటై నర్ ఢీకొన్నాయి. ఈ ప్రమా దంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయప



డ్డారు. గాయపడిన క్షతగాత్రులను వెంట నే 108 వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం గురించి ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదు తమకు అందలేదని స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు.

## చేపల వేటకు వెళ్లి మృతి



**సూర్య బీబీపేట్**

మండల కేద్రంలో శుక్రవార గుర్ర ం లక్ష్మణ్( 46 )బీబీపేట చేపల వేటకు వెళ్లి వల లో ప్రమాద వాసస్తూ వలలో చిక్కుకుని మరణించారు. భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.బీబీపేట్ పోలీస్ లు సంఘటన స్థానలికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పంచనమ చేసి శవాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు పంపించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన టీపీసీసి ప్రధాన కార్యదర్శి

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఈ సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించినట్లు చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న

## కేసులకు శాశ్వత పరిష్కారం

**- 322 కేసులను పరిష్కరించిన లోక్ అదాలత్ మహిళా న్యాయమూర్తి సుష్మ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 322 కేసులను పరిష్కరించినట్లు జె ఎఫ్ సి ఎం మహిళా న్యాయమూర్తి సుష్మ తెలిపారు. ఇందులో సివిల్ తగాదాలు 1, క్రిమినల్ కేసులు 28, నేరం ఒప్పుకున్నవి 3, అబ్కారి శాఖ 7, చెక్ బౌన్స్ 1, పిటి కేసులు 258,బ్యాంకు తగాదాలు 16, సైబర్ నేరాలు 8 ఉన్నట్లు తెలిపారు. వీటి ద్వారా 7 లక్షల 39వేల 149 రూపాయలను రికవరీ చేశామన్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి సామరస్య పూర్వకంగా చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగడం వల్ల సమయం వృధా అవ్వడంతో పాటు డబ్బులు ఖర్చు అవుతాయని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు నేరాలకు పాల్పడకుండా ఉండాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి సుంకరి. శ్రీనివాస్ రావు, సీఐ రవీందర్ నాయక్, ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్, ఎల్లారెడ్డి ఎస్సై బి.మహేష్, ఎస్సై వెంకట్ రావు,ఎస్సై మల్లారెడ్డి, కోర్టు సిబ్బంది, పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## సాలూరలో కార్డెన్ సెర్చ్

**సూర్య బోధన్**

బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాలూర ప్రాంతంలో శనివారం విస్తృత కార్డెన్ సెర్చ్ (నిర్బంధ తనిఖీలు) నిర్వహించారు. ఈ తనిఖీల లో మొత్తం 70 వాహనాలను సీజ్ చేసినట్లు ఏసీపీ శ్రీనివాస్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనల ను పాటించాల ని సూచించారు. నేరాలను నియంత్రించడానికి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన పేర్కొ న్నారు.సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామని, తనిఖీల అనంతరం సరైన పత్రాలు చూపిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోధన్ సీఐ



విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నా రు. ప్రజలు చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, కొత్త వ్యక్తులకు లేదా అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని పోలీసులు కోరారు.మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని, అలా చేస్తే ప్రమాదాలు జరగడమే కాకుండా, మైనర్‌తో పాటు వాహన యజమానిపై కూడా కేసులు నమోదు అవుతాయని, ఇది వారి భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ఇది సామాజిక భద్రతను పెంపొందించడానికి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించిన కార్యక్రమం అని పేర్కొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు

**- ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఈ నెల 11వ తేదీన ఎల్లారెడ్డిలోని ముద్ర కోల సత్యం కు చెంది న కిరాణా షాప్ పైన గల గోదాములోని షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కిరాణా వస్తువు లను దొంగతనం చేసిన సంఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా, శని వారం ఉదయం 10:00 గంటల సమయంలో ఎస్ఐ బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించబడుతున్న సమయంలో, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని అదుపు లోకి తీసుకొని విచారించగా, తన పేరు కోడెనోళ్ల రాజు, తండ్రి లక్ష్మయ్య, నివాసం భిక్నూర్ గ్రామం అని తెలిపినాడు. పోలీసుల విచారణలో నిందితుడు వెల్లడించిన వివరాలు ప్రకారం, 11వ తేదీ రాత్రి 11:30 గంటలకు ఎల్లారెడ్డి బస్టాండ్ పక్కన ఉన్న సత్యం కిరాణా షాప్ పైన గల గోదాములోకి రాయితో తాళాలు పగలగొట్టి ప్రవేశించి కిరాణా వస్తువులను దొంగలించినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన వస్తువులు స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు

### రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

(6 పేజి తరువాయి)

యూనిట్లను జిల్లాలోని పేద ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు వినియోగించేవారు. అవార్డును స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం అందించినందుకు చేసిన కృషికిగాను గవర్నర్ అవార్డు రావడం గర్వకారణమని, జిల్లా కలెక్టర్ గా మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రక్తాన్ని స్వీకరించడంలో తనతో పాటు కృషిచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్టేట్ ఎంసీ మెంబర్ సంజీవరెడ్డి, ఐఆర్సిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు కూడా ఈ సేవలను కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

### సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం నరేంద్ర మోడీ సొంతం

(6 పేజి తరువాయి)

నిరంతరం దేశ అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి అని అన్నారు. అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు నరేంద్ర మోదీ సొంతం అని అన్నారు. రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు జిల్లా బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు పట్టణ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

(6 పేజి తరువాయి)

రివిజన్ వ్యవస్థలు ఉన్నందున పొరపాట్లకు ఆస్కారం లేకుండా దరఖాస్తుల పరిష్కారంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని హితవు పలికారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను పొందుపరుస్తూ తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

**'రైతు నేస్తం' కార్యక్రమానికి రైతు వేదికలను ముస్తాబు చేయాలి**

కాగా, ప్రభుత్వం ఈ నెల 16న నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిచ్పల్లి మండలం నడిపల్లి, మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతి రైతు వేదికలోనూ నీటి వసతి, టాయిలెట్స్, సరిపడా ఫర్నీచర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి ఆదర్శ రైతులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి జరుపనున్నందున ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్

# అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం సృష్టించడానికి పర్యాటక రంగ అభివృద్ధి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో పూర్తిగా అవినీతి,అక్రమాలు చోటు చేసుకున్నాయని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మానేరు ఫ్రంట్, తీగల వంతెన ను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో 100 కోట్లు టూరిజం శాఖ, 100 కోట్లు నీటి పారుదల శాఖ నిధులు మంజూరు చేసిందని, పర్యాటక రంగ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మధ్యలో ఆగిపోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ



హయాంలో కరీంనగర్‌కు చెందిన శాసనసభ్యులు ఆనాటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి  గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన ఈ పనులు పూర్తిగా అవినీతి మయమై లోపభూయిష్టంగా జరిగాయని, తన అనుచరులైన వారిని,వారి కుటుంబానికి చెందిన వారిని కాంట్రాక్టర్లగా, బినామీలుగా ఉపయోగించుకొని పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులను అసంపూర్తిగా చేశారన్నారు. తీగల వంతెనను ఆనాటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హడావుడిగా ప్రారంభించారని, 208 కోట్ల నిధులు వెచ్చించి కనీసం విద్యుత్ దీపాలు, రోడ్లు సరిగా వేయకపోవడం, వేసిన వీధి దీపాలు వెలగకపోవడం దారుణమని, నాడు ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా ఇంచార్జీ మంత్రిగా నియామకమైనందున తక్షణమే జిల్లా అధికారులతో కేబుల్ బ్రిడ్జి మానేరు ఫ్రంట్‌పై సమీక్ష సమావేశం జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడి నాణ్యత ప్రమణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.అవినీతి ఎక్కడ జరిగితే అక్కడ సిపిఐ ప్రత్యక్షమవుతుందని అవినీతి అంతమే సిపిఐ పంతమని,ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టకుంటే సిపిఐ చూస్తూ ఊరుకోదని ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,బండ రాజిరెడ్డి,కంది రవీందర్ రెడ్డి,మచ్చ రమేష్, బ్రామండ్లపల్లి యుగేందర్, నాయకులు గామినేని సత్తయ్య,నగునూరి రమేష్, కూన రవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బిజెపి పాలన

**సూర్య, హుజురాబాద్**

దేశంలోని సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మోదీ నాయకత్వంలో బిజెపి పాలన సాగుతుందని బిజెపి నాయకులు వాసాల రమేష్ అన్నారు. శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మోదీ 11 ఏళ్ల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం సంకల్ప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని నాయకత్వంతో భారత్ ప్రపంచంలో అనిశ్చితి పరిస్థితిలో ఉన్నప్పటికి భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. గత 11 సంవత్సరాల క్రితం ఆర్థిక 10వ స్థానంలో ఉన్న భారత్ నేడు నాలుగో స్థానానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకొచ్చారన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక దళాలు, పాక్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని తొమ్మిది ఉగ్ర శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. నూతన భారత్ ఇప్పుడు కేవలం సమాధానాల సరిపుచ్చదు... దీటుగా ఎదురు దెబ్బతో స్పందిస్తుందన్నారు. బిజెపి జాతీయ భద్రతకు కట్టుబడి ఉందని, అందుకే దేశం ఈరోజు బిజెపికి మద్దతుగా నిలుస్తుందన్నారు. అంత్యోదయతత్వంతో ప్రభుత్వం పని చేస్తుందని, పిఎం గరివబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81



కోట్ల మందికి ఉచిత ధాన్యం అందిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా ఆరోగ్యం గౌరవం పెరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 55 కోట్ల మందికి ఉచిత వైద్యం, నేషనల్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ద్వారా దేశం గ్లోబల్ నాలెడ్జ్ పవర్ హౌస్‌గా ఎదుగుతుందన్నారు. 15 ఏయిమ్స్, 7 కొత్త ఐఐటీలు, 8 కొత్త ఐఐఎంలు, 490 విశ్వవిద్యాలయాలు నిర్మించింది అన్నారు. గత దశాబ్ద కాలంలో రహదారి నిర్మాణం వేగం రోజుకు 34 కిలోమీటర్లకు చేరిందని అన్నారు. జీ 20 అధ్యక్షతతో భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రజాస్వామ్య బలం సంస్కృతి, వైవిధ్యం, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా నిలిచిందని పేర్కొన్నారు. వసుదైవ కుటుంబం భావనను గ్లోబల్ ఎజెండాగా మలిచారని అన్నారు. ఒకప్పుడు ఇతర దేశాలపై ఆధారపడే భారత్ ఇప్పుడు ప్రపంచానికి పరిష్కారాలు అందిస్తుందని, కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ మైత్రి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విజయవంతంగా అందించడంలో భారత్ ముం దు ఉందన్నారు. చంద్రయాన్-3 విజయంతో పాటు గగన్ యాన్ సన్నాహాలు కొనసాగుతు న్నాయని అన్నారు. ఇది భారత శాస్త్రవేత్తల ప్రతిభ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈరోజు మనం ఒక ప్రమాణం తీసుకుంటూ... ఈ విజయాలను మన హృదయాలలో నిలుపుకుందా మని, ఇది కేవలం సంఖ్యలు కాదు, కోట్లాది ఆశల ప్రతిబింబం, గౌరవానికి మళ్లీ జీవం పోసిన విజయ గాథలు అని, ఇది నిజమైన వికసిత్ భారత్ స్ఫూర్తి... మనమందరం దీన్ని ముందుకు తీసుకుపోవడానికి అమృతకాలంలో ప్రతి భారతీయుడికి నిజం చేయడానికి అంకిత భావంతో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా కిందిస్థాయి వరకు ప్రజలకు వివరిస్తే ఖచ్చితంగా రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, కో కన్వీనర్ బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఒకటవ తరగతి చదువుకు 1,50,000/- రూపాయలు మాత్రమే

### - హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ ఆరోపణ

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో దందా మొదలైంది.. తల్లిదండ్రుల ఆవేదన..కరీంనగర్ పట్టణంలో ఒక ప్రముఖ కార్పొరేట్ స్కూల్ లో ఒకటవ తరగతికి ఒక లక్ష 50 వేల రూపాయలు తీసుకుంటున్నారు. రాజకీయ నాయకుల సపోర్టుతో విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు ఫీజుల నియంత్రణ చేయాలి అని హ్యూమ న్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ డిమాండ్ చేశారు.ప్రతి ప్రవేట్ స్కూల్‌కు సంబంధించిన ధరల పట్టిక బోర్డు పెట్టాలి అని తల్లిదండ్రుల ఆవేదన.. ఫీజు వసూలు చేసే ముందు ఏ పాఠశాలకు



ఎంత ఫీజు ప్రకటి స్తున్నారు, నేడు చదువకోవాలనుకుంటే, మెరుగైన నాణ్యమైన ఆంగ్ల విద్య కోసం తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు తల్లిదం డ్రులు వడ్డీ చెల్లిస్తున్నారు. ఒకటవ తరగతి, ప్రాథమిక చదువులకు కూడా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేయడం వ్యాపారంగా మారింది. కార్పొరేట్ స్కూలు మధ్యతరగతి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయి. ప్రవేట్ స్కూల్లోనే పుస్తకాలు, యూనిఫామ్ డ్రెస్సులు, బెల్టుకొనుగోలు చేయాలి అని స్కూలు కండిషన్,నాణ్యత లేకపోయినా రెట్టింపు ధరలు ఉంటాయి. వెంటనే ప్రభుత్వ విద్యా అధికారులు స్పందించి తనిఖీలు చేయాలని కోరారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

**సూర్య, కరీంనగర్**



సంకష్టహర చతుర్థి సందర్భంగా శనివారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత శ్రీ దుర్గా భవానీ దేవాలయంలోని లక్ష్మీగణపతికి ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ పూజారులు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రహ్మత్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య, కరీంనగర్**



పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రహ్మత్ హుస్సేన్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాంకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉన్న రహ్మత్ హుస్సేన్‌కు పిసిసిలో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండితాజ్,శ్రవణ్ నాయక్,మిరాజ్, సుదర్శన్,కీర్తి కుమార్, ఆమీర్, ఇమ్రాన్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి రాజేశ్వర్ రెడ్డిని కౌశిక్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని బయటకు రావాలని ఆకాంక్షించారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ తిరుపతిని శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు కాటిపెల్లి అజయ్, ఉపాధ్యక్షులు గంధం బాలాస్వామి, ప్రధాన కార్యదర్శి సాగంటి చంద్రశేఖర్, దాసారపు రాకేష్, సెక్రటరి ఓరెం అఖిల్, యువజన నాయకులు గణేష్, కిషోర్, అజయ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలబాక సదయ్య, అడిగొప్పుల వెక్కన్న, మల్లేష్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ సిబిఎస్ఈలో రక్తదాన శిబిరం

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సిబిఎస్ఈలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ విద్యాసంస్థల నుండి దాదాపుగా 31 మంది అధ్యాపక బృందం రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ రక్తదానానికి ముందుకు వచ్చినటువంటి అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# వయోవృద్ధులకు చట్టం భరోసా

## - నేడు ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయోవృద్ధుల సంక్షేమంలో దేశానికి దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో సర్కారు అమలు చేస్తున్న వయో వృద్ధుల కోసం అమలు చేస్తున్న వయోధికుల సంక్షేమం,రక్షణ,పోషణ చట్టం 2007 నియమావళి 2011 భరోసా కల్పిస్తోంది. రాష్ట్రం లోని వయోవృద్ధులకు మరింత భరోసా కల్పిం చేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా తల్లిదం డ్రుల సంరక్షణను పట్టించుకోని తమ పిల్లల నుంచి ఇప్పటి వరకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తులనే తీసుకొనే అవకాశం గతంలో ఉండగా, ఇటీవల జారీ అయిన జీవో.40 మేరకు రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను తిరిగి తమ పేరిట బదలాయించు కునేలా చట్టం సవరించబడింది.



**- చట్టంలోని కీలకాంశాలు**

తల్లిదండ్రులు, వృద్ధుల మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ లోనే ఆస్తుల బదలాయింపు అంశం కూడా ఉండే ది. ఆర్డీవోలైన ట్రిబ్యునల్ చైర్మన్‌లు ఫిర్యాదులను స్వీకరించేవారు. అక్కడ న్యాయం జరగకపోతే అప్పీలేట్ అధికారి అయిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకొనే అవకాశం ఉన్నది. ఆర్డీవో వద్ద మెయిం టెనెన్స్ ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తారు. ఆస్తు ల బదలాయింపు అంశాన్ని పరిష్కరించే అధికా రం కలెక్టర్‌కు ఉంది. పిల్లలు తమను సరిగా చూసుకోవటం లేదని పిల్లల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన తమ ఆస్తులు తమ పేరిట బదలాయింపు చేయాలని వృద్ధ తల్లిదండ్రులు కోరితే చాలు ఆస్తులను వెనక్కి బదలాయిస్తారు. జీవన భృతిని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు, వృద్ధులు తిరిగి ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ట్రిబ్యున ల్‌లో దాఖలైన ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో నిర్ణీత కాలపరిమితి లేదు. ప్రస్తుతం 90 రోజుల్లో గా పరిష్కరించాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మరో 30 రోజులు పొడగించవచ్చు. వృద్ధులైన తల్లిదండ్రులు తను నిరాదరిస్తున్న పిల్లలపై డివిజన్ రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో నడిచే ట్రిబ్యునల్ లో వేసిన కేసుల తీర్పులపై వేరే కోర్టుల్లో వేసుకునే వీలు పిల్లలకు లేదు. ట్రిబ్యున ల్స్‌లో నడిచే కేసుల్లో న్యాయవాది వచ్చి వాదించే వీలు ఈ చట్టంలో లేదు. వయోవృద్ధులను వేధిం పులకు, నిరాదరణకు గురి చేసిన వారికి సెక్షన్ 24 ప్రకారం 3నెలలనుంచి 6 నెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రతినిధుల సర్వే ప్రకారం వృద్ధులను వేధింపులను గురిచేస్తున్న వారిలో కొడుకులు 60 శాతం, కోడళ్లు 26 శాతం, కూతుళ్లు 14 శాతం ఉన్నారు.

**- వయోవృద్ధులైన తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపులు**

– ఆస్తి లాక్కొని తల్లిదండ్రులను గెంటేస్తున్నవారు న్నారు – తిండి పెట్టకుండా నరకం చూపించిన కొడుకులున్నారు –సూటిపోటి మాటలతో క్షోభకు గురిచేసినవారున్నారు – అంత్యక్రియలకు కూడా రాని కఠినాత్ములున్నారు. వృద్ధులు సంతోషకర మైన జీవనాన్ని గడిపేందుకు కావాల్సిన చర్యలన్నీ ప్రభుత్వం చేపడుతున్నదని, వృద్ధుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నదని, తమ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్స్ వయోవృద్ధులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తం గా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.వృద్ధుల సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిం దని,వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించు కోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వి నియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు వృద్ధులను ప్రేమతో చూడాలని, వృద్ధులను ఇబ్బందికి గురి చేసిన వారు చట్టపరమైన చర్యలకు గురవుతారని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సూచించారు.

**- చట్టంపై అవగాహన సదస్సులు**

జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యం లో జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో వయోవృ ద్ధుల సంరక్షణ చట్టము తాజాగా సవరణలు అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా రు. నిరాదరణకు గురై ఇంటి నుంచి వెల్లగొట్టిన తల్లిదండ్రులకు తాత్కాలిక ఆశ్రయము కల్పిస్తూ, సంఘ ప్రతినిధులతో ఆ కనికరం లేని కొడుకు లు, కూతుర్ల వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ చేస్తూ తిరిగి అక్కున చేర్చుకునేలా చేస్తున్నారు.

**- వృద్ధుల సంరక్షణకు ట్రిబ్యునల్స్ చర్యలు**

**- హరి ఆశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా**



జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ల చైర్మన్లు అయిన జగిత్యాల ఆర్డీవో పి.మధు సూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,,మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ లు మా సంఘం తీసుకెళ్లిన కేసులను సత్వరం పరిష్కరిస్తు రాష్ట్రంలోనే నెంబర్.వన్ గా నిలిచారు. వయో వృద్ధుల ప్రాణ,ఆస్తి సంరక్షణ బాధ్యత పోలీసులదే. ఫిర్యాదులు చేస్తే చట్టం సెక్షన్ 21(2)(5) ప్రకారం పోలీసు అధికా రులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చొరవతో రూ.కోటితో నిర్మిస్తున్న వృద్ధాశ్రమము ఊరట నిచ్చేలా ఉంది. అలాగే సమీకృత డే కేర్ సెంటర్ జగిత్యాల జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో సత్వరం ఏర్పాటు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కోరాం. అవగాహన సదస్సులు, కౌన్సెలింగ్లు నిర్వహిస్తూ వయోవృద్ధులకు సేవలు అందిస్తున్నాం.

**- తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే**

**- జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**



వయోవృద్ధులైన తల్లిదం డ్రులను సంరక్షించే బాధ్యత పిల్లలదే. విస్మ రిస్తే శిక్షార్హులే నిరాదర ణకు గురిచేస్తే చట్టప్రకా రం 3నెలలకు పైగా జైలు శిక్ష విధించే వీలుంది. సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సులు, కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తుండడంను అభినందిస్తు న్నాము. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో వృద్ధుల సంరక్షణ కేసులు సత్వరం పరిష్కరిస్తూ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

# మహనీయుల ఆశయాలను ముందు తరాలకు అందించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

దేశ చరిత్రలో మహనీయులైన వారి ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత అంద రిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే గ్రంథా లయం ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే సావి త్రిబాయి పూలేల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గొప్ప సంఘసంస్కర్త మహిళల విద్యకు పెద్దపీట వేసిన ఆదర్శ దంపతులు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయ మన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం



ప్రభాకర్‌తో కలిసి జ్యోతిబాపూలే జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించిన చలనచిత్రాన్ని చూడడం జరిగిందన్నారు. హిందీలో ఉన్న ఆ సినిమాను తెలుగులోకి అనువదించి ఆ మహనీయుల చరిత్రను విద్యార్థులందరికీ చూపించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకా రం చేసిన మూడు గంటల్లోనే ఆనాటి ప్రగతి భవన్‌కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజ లకు సమ న్యాయం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనా రాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కల రాము, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని వనిత, కోడం అమర్, అన్సల్ దాస్ భాను పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదింటి కల

**- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



ఇందిరమ్మ ఇల్లు అనేది పేదింటి కల అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నా రు. శనివారం స్థానిక మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధి చిన మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవే స్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు సత్వరమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదా రులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నీట్ -2025 ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నీట్–2025 ఫలితా లలో అల్ఫోర్స్ విద్యా ర్థులు అత్యద్భుత మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫో ర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఫలితాలలో వి.శశాంత్రెడ్డి 599 మార్కులు సాధించారు. బి. వర్షిత్ 556 మార్కులు, అదిబాపిరోజ్ 553 మార్కులు, జె.మైథిలి 535 మార్కులు, యమ్.డి.అఫ్నాన్ 513 మార్కులు, బి.భువనకృతి 508 మార్కులు, ఏ.సాత్విక 507 మార్కులు, జె.అనుష 500 మార్కులు సాధించారు అని తెలిపారు.నీట్ కోచింగ్‌లో DOCTORS-30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ను అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది.8 మంది విద్యార్థులు 500,అపై మార్కు లు సాధించడము విశేషం.సుమారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంఠిత దీక్ష, పట్టుదల, కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం. నీట్ అయిన ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్, ఇంత వరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్స్ను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేయుచున్నాను అని అన్నారు.రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి,ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భముగా తెలియజేశారు. ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యా లను అభినందిస్తూన్నాను.ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యా పకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు

**- 40 పోస్టులకు 200 మందిని ఇంటర్వ్యూ చేసిన కలెక్టర్**

**- త్వరలో నియామక పత్రాల అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయా నికి సంబంధించిన గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజన్న ఆలయానికి సంబంధించిన వేములవాడ సమీపం లోని తిప్పాపూర్ గోశాలలో సిబ్బంది నియామకానికి ఇటీవల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించారు.ఈ పోస్టులకు దాదాపు 250 మంది దరఖాస్తు చేసుకోగా, శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంటర్వ్యూలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ అధికారులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్హత, పని అనుభవం తదితర వివరాలను అభ్యర్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. 40 మందిని ఎంపిక చేసి త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయ నున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన సిబ్బంది నియామకంతో గోశాలలో కోడెల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలు పరిష్కారం కానున్నాయని వివరించారు.